మంచిర్యాల, జూలై 16: రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టడంతో వెనుకబడ్డ కులస్థుల (బీసీ) జనాభాపై క్లారిటీ వచ్చింది. మొత్తం రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీ జనాభా ఉన్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. దీంతో స్థానిక ఎన్నికలపై ఆ కులాలకు చెందిన ఆశావహులు గురిపెడుతు న్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం బీసీలకు సముచి త స్థానాన్ని కల్పించేందుకు సన్నాహాలు చేస్తోంది. అ సెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా బీసీ లకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది. అదే సమయంలో తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలం టూ బీసీ సంఘాలు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చే స్తున్నాయి. ఈ నేపథ్యంలో గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీలు సత్తా చాటిన విషయమై ప్రస్తుతం విస్తృత చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో బీసీలకు 22 శాతమే రిజర్వేషన్ కల్పించగా అప్పటి ఎన్నికల్లో బీసీ కులస్తులు తమ ప్రభావాన్ని చాటారు.


ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

గురువారం 17-07-2025 పేజీలు : 8


# స్థానిక ఎన్నికలపై బీసీల గురి..!



- -జనాభా దామాషా ప్రకారం పెరగనున్న కోటా
- -ఈసారి 42 శాతం పెంపునకు ప్రభుత్వం ఆర్డినెన్స్
- - గత ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల పాగా
- - పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో వారిదే పై చేయి

# నేడు, రేపు భారీ వర్షాలు..

## పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్



**మహబూబ్‌నగర్, జూలై 16 :** తెలంగాణలోని పలు జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, జనగాం, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.శ్రీశైలం, నాగర్జునసాగర్ ప్రాజెక్టులకు వరద నిలకడగా కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద 48,143 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా విద్యుదుత్పత్తి, పోతిరెడ్డిపాడు, ఎంజీకేఎల్ఐ ద్వారా 89,938 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి దిగువకు నీటి విడుదలను అధికారులు పెంచారు. జూరాల వద్ద 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా 41 వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహకంలో వరద పెరుగుతుండటంతో దిగువ ప్రాజెక్టులను ఇన్‌ఫ్లోలు పెరిగే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఇన్‌ఫ్లో 65,900 క్యూసెక్కులు కాగా నీటిమట్టం 558.70 అడుగులకు చేరింది.

# మృతుని కుటుంబ సభ్యులకు మిత్రుల ఆర్థిక సహాయం అందజేత



**భూపాలపల్లి టౌన్,ప్రజా జ్యోతి, జూలై 16**
భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీ.జీ కళాశాలలో క్లర్క్ గా పని చేస్తున్న గుండు శేఖర్ జులై 6వ తేదీన మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర కళాశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాప్, మరియు గతంలో పనిచేసిన తోటి మిత్రులు అందరూ కలిసి ఆర్థిక సహాయంగా అందజేసిన రూ. 56,500 లు బుధవారం శేఖర్ దశదిన కర్మ కు హాజరై, కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపల్ ఎలగూరి హరికృష్ణ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు కళాశాల మేనేజ్మెంట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ మొగిలి, రమేష్, నరేందర్, రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, ఆనంద్, రాజు, సురేష్, రంజిత్, బిక్షపతి, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగులకు ఎల్లప్పుడు నాయక్ పార్టీ అండగా ఉంటుంది..!

**-నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరవాత్ సాంబ నాయక్**

**-లంబాడీలందరూ నాయక్ లు..నాయక్ లందరు లంబాడీలు..లంబాడీలందరూ నాయక్ పార్టీ వారే...**

**-ప్రపంచ దేశాలలో రైల్వే వ్యవస్థ ఉంది.. -భారతదేశంలో రైల్వే వ్యవస్థకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయి**

**సంగెం,జూలై16(ప్రజాజ్యోతి):**
భారతదేశంలో ఉన్న లంబాడీలందరూ నాయక్ లు అని,నాయక్ లందరు లంబాడీలు.. లంబాడీలందరూ నాయక్ పార్టీ వారేనని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరవాత్ సాంబ నాయక్ అన్నారు.బుధవారం రోజున ఎస్సిఆర్ ఎంయు రైల్వే ఉద్యోగుల డిమాండ్స్ కు ఆయన పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సాంబ నాయక్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో రైల్వే వ్యవస్థ ఉందని,ఈ రైల్వే వ్యవస్థను ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు బాలోపేతం చేస్తే రైల్వే ఆర్థిక వ్యవస్థ చెందుతుందని అన్నారు.నాయక్ పార్టీ అరే,ఎరుకల,కేరాలా సింగమల్లై,బాషాల పరంగా స్థాపించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా భారతదేశంలో రైల్వే వ్యవస్థ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తారించి ఉందని,రాష్ట్రాల వారీగా జోన్లను కలిగి యున్నదని,కేంద్రప్రభుత్వం రైల్వే బడ్జెట్లో అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.లాంబాడీలు ఎంపిటీసీలు,



జెడ్పిటీసీలు,ఎవరు గెలిచిన వారంతా నాయక్ పార్టీ వారేనని అన్నారు.రైల్వే ఉద్యోగులకు ఎప్పటికి నాయక్ పార్టీ అండగా ఉంటుందని సాంబ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైల్వే యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను నియమించాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 16**
స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్లు నియమిం చాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. బుధవారం ఆయన హాస్పిటల్ ను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ గతంలో ఆస్పత్రి నలుమూలల ఉన్న ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించి అనేకమైన డెలివరీ కేసులు అత్యవసర కేసులను అందించి నిత్యం రద్దీగా ఉండే ఆసుపత్రి నేడు



డాక్టర్లు లేక దయనీయస్థితిలో ఉందని అన్నారు. సరైన సమయానికి వైద్యం అందక పట్టణాలకు వెళ్లి కార్పొరేట్ వైద్యం చేయించుకుని ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యుల కొరతను భర్తీ చేసి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఉన్నతాధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని మల్లేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆస్పత్రి ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు

# యూత్ స్కిల్స్ డే నిర్వహించిన అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు

**హెల్త్ మరియు బ్యూటిషన్ కోర్సులపై అవగాహన సదస్సు.**

**సిపిఆర్ ఎలా చేయాలో విద్యార్థులతో చేయించిన పాఠశాల ప్రిన్సిపల్ చిట్టే జ్యోతి**



**చెన్నారావుపేట జూలై16( ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్లో హెల్త్ మరియు బ్యూటిషన్ కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చిట్టే జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు హెల్త్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.అనంతరం ఆమె విద్యార్థిని విద్యార్థులచే సిపిఆర్ ఎలా చేయాలో ప్రాక్టికల్ గా చేసి చూపించడం జరిగింది. అనంతరం హార్ట్ ఫాల్స్ మరియు బిపి, షుగర్ లాంటి వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. బ్యూటిషన్ కోర్సులో మెహందీ డిజైన్స్ ,డ్రాయింగ్ కాంపిటీషన్స్ ,బ్యూటీ ప్రొడక్ట్స్ గురించి నృత్య ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిట్టె జ్యోతి వైస్ ప్రిన్సిపల్ దుంపేటి రాజు హెల్త్ టీచర్ రమ్య బ్యూటీ టీచర్ పావని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

**మహా ముత్తారం,జూలై 16. ప్రజాజ్యోతి**



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు మారపాక లచ్చయ్య ఆధ్వర్యంలో నిమ్మగూడెం కేశపూర్ గ్రామాలలో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహా ముత్తారం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జిల్లెల్ల నాగరాజు మరియు కో ఇన్చార్జి ఆయిల సమ్మయ్యలు పాల్గొన్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా పుల్యాల సురేష్ ఉపాధ్యక్షులుగా పుల్యాల సమ్మయ్య ప్రధాన కార్యదర్శిగా పుల్యాల సంపత్ కార్యదర్శిగా నీలాల దుర్గయ్య ప్రచార కార్యదర్శిగా పుల్యాల అశోకులు ఎన్నికయ్యారు.ఈ కమిటీ కార్యవర్గ సభ్యులు పుల్యాల విజేందర్ పుల్యాల రామస్వామి పుల్యాల బానయ్య పుల్యాల నాగరాజు పుల్యాల అంజిలను నియమించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు పుల్యాల రాజయ్య ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగ ఇషాన్ జన్మదిన వేడుకలు

**చెన్నారావుపేట జూలై16( ప్రజా జ్యోతి)**



చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మనవడి బాల్నే ఇషాన్ రెండోవ పుట్టినరోజు వేడుకలు అమీనాబాద్ గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అనందోసహంగా జన్మదిన వేడుకలు జరిగాయి.అనంతరం విద్యార్థులకు చిరు కానుకగా వాటర్ బాటిల్స్ నీ బహూకరించాడు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మాజీ జెడ్పిటిసి పత్తినాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, ఆనుల కుమార్ స్వామి, కొండవీటి ప్రదీప్, మాజీ ఎంపిటిసి కడారి సునీత, సాయిలు, మాజీ సర్పంచ్ కుండ మల్లయ్య, అమ్మ రవి, సిద్దన్న రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై జయముఖి లో అవగాహన కార్యక్రమం



**చెన్నారావుపేట జూలై16( ప్రజాజ్యోతి)**జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్,నర్సంపేటలో బుధవారం రోజున మాదకద్రవ్యాల వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట సీఐ శ్రీ ఎస్. శ్రీనివాస్ చెన్నారావుపేట ఎస్ఐ శ్రీ జి. రాజేశ్ రెడ్డి హాజరై, మాదకద్రవ్యాల వినాశక ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలు వ్యక్తిగతంగా, కుటుంబంగా, సమాజపరంగా ఎలా నాశనం చేస్తాయో స్పష్టంగా వివరించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచుకున్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మాదకద్రవ్యాలకు నో చెప్పి ఆరోగ్యవంతమైన జీవితం గడిద్దాం అనే సందేశాన్ని వారు గట్టిగా పునరుద్ఘాటించారు. కార్యక్ర్ మానికి ప్రత్యేక ఆకర్షణగా జగృతి పోలీస్ కళాబృందం ప్రదర్శించిన పాటలు, నాటకాలు, మరియు నృత్యాలు విద్యార్థులలో చైతన్యం రేకెత్తిం చాయి. ఈ కళాబృందం తమ వినూత్న ప్రదర్శనల ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను తేటతెల్లం చేస్తూ, యువతను మంచి మార్గంలో నడిపించడానికి కృషి చేస్తోంది. వారి సందేశాత్మక ప్రదర్శనలు విద్యార్థుల లో మంచి స్పందనను పొందాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఓ ఎస్ డి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వి. జనకి, డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డా. హమీద్ పాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీ బి. సందీప్, శారీరక విద్య ఉపాధ్యాయులు ఎల్. వేంగల్ రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సిందూర్ యుద్ధ సైనికులకు సన్మానం



**బయ్యారం, ,జులై, 17 ప్రజాజ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోనీ శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవస్థానం గంధంపల్లి గ్రామంలోని రామాలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సంఘ జెండా ఆవిష్కరించి సదా వత్సలే గీతాలాపన చేసి గురుపూజోత్సవం మంగళవారం ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మానుకోట జిల్లా బౌతిక్ జంపాల సోమయ్య, ఆర్ఎస్ఎస్ మానుకోట పూర్తి కాలం కార్యకర్త సందీప్, ఆర్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు రమేష్, మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 1925 సం,,లో నాగపూర్ లో హెగ్డే స్థాపించారు. స్వాతంత్ర్యం రాక ముందే దేశంలో సంఘం ఆవిష్కతను , భారత దేశం లో హిందూ ఐక్యతా, వ్యక్తి స్వాభిమానం తదితర అంశాలపై విపులంగా సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఇన్చార్జి బాణోత్ రాందాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు తుమ్మల శ్రీనివాసరావు, ఊకె రామూర్తి, కోశాధికారి దాసరి క్రాంతి, మండల కమిటీ సభ్యులు కూరియాల చంద్రయ్య, దేరంగుల రాంబాబు ,వన్నల రుద్రయ్య, వాన్నం రామారావు, అడపు జై, బిజ్జ కనకయ్య, చాట్ల లక్ష్మీ పత్తి, మహేష్, పృద్వి కుమార్, మేడే ఉపేంద్ర, దికొండ వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొని బయ్యారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాను తుపాకుల సతీష్ ఆర్మీ జవాన్ గా పనిచేస్తున్న తుపాకుల రాజులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# పెంచిన 6వేల రూపాయలు వెంటనే అమలు చేయాలి

- మోసపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. - అందని ద్రాక్షగా హామీగా ఇచ్చిన పెన్షన్లు.
- వికలాంగులకు 6 వేలు వృద్ధులు వితంతువు ఒంటరి మహిళ డయాలసిస్ కల్లుగీత కార్మికులకు 4 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలి.
- ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ



**ఎల్కతుర్తి జులై 16 (ప్రజా జ్యోతి)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మోసపూరితమైన హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ బుధవారం రోజున స్థానిక ఎల్కతుర్తి మండల కేంద్రములో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్తీక్ మాదిగ మాట్లాడితూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సాధ్యం కానీ ఆమలిస్తూ అధికారంలోకి వచ్చిందని తెలిపారు కాంగ్రెస్ అరు గ్యారంటీలో ఒకటైన వికలాంగులకు 6000 రూపాయలు వృద్ధులు వితంతువు ఒంటరి మహిళ కల్లుగీత కార్మికుల డయాలసిస్ లకు 4000 వేల రూపాయల పెన్షన్ ను అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో అమలు చేస్తామని అధికారం చేపట్టిక పబ్బం గడుపుతూ సంవత్సరం నరకాలం గడుస్తున్న పెంచిన పెన్షన్లు అమలు చేయకపోవడం ముమ్మాటికి పెన్షన్ దారులను మోసం చేసినట్లేనని తెలిపారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీగా ఇచ్చిన పెన్షన్లు వస్తాయనే ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెన్షన్ దారులు ఓటు వేస్తే వారికి మోసాన్ని నిరాశను రుచి చూపారని పేర్కొన్నారు ఇప్పటికైనా హామీగా ఇచ్చిన పెన్షన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల29న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో వృద్ధులు వితంతుల వికలాంగులతో పెద్ద ఎత్తున సమీక్ష సమావేశం నిర్వహించబోతున్నామని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు

**గోపాల్పూర్ కూలి మృతి కేసును చేదించిన పోలీసులు.**

**మండల కేంద్రంలోని సీఐ ఆఫీసులో ప్రెస్ మీట్ లో పాల్గొన్న కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి**




**ఎల్కతుర్తి జులై 16 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన గండికోట సాంబరాజు గత శనివారం అనుమానాస్పద మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులైన ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండల కేంద్రంలోని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్పూర్ గ్రామానికి చెందిన గండికోట సాంబరాజు గత శనివారం రోజున తన గ్రామస్తులైనా శీలం బాలరాజు, బాలు, ఉదరి రాజు లతో కలిసి రాత్రి సుమారు 10 గంటలకు గోపాల్పూర్ గ్రామ శివారులో బావుల వైపు పావురాల కోసం వెళ్లి వచ్చు నూరి ప్రవీణ్ పొలం వైపు వెళ్తుండగా అప్పటికే అక్కడ అడవి పందుల కోసం గోపాల్పూర్ గ్రామానికి చెందిన తక్కలపల్లి చందర్ రావు ప్రోద్బలంతో అదే గ్రామానికి చెందిన పెండ్యాల తిరుపతి, ఎల్కతుర్తి చెందిన బొజ్జ స్వామి, బొజ్జ సతీష్ తో అడవి పందులను సంహరించడానికి వచ్చునూరి ప్రవీణ్ పొలంలో ఉన్న విద్యుత్ ఫోల్ నుంచి తక్కలపల్లి నరసింహారావు పొలం మీదుగా చందర్ రావు పొలం నారు మడి వరకు విద్యుత్ సరఫరా తో కూడిన వైర్లను అమర్చారు. అక్కడ అమర్చిన వైర్లను గమనించని గండికోట సాంబరాజు కాళ్లకు విద్యుత్ వైర్ తగలగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమయంలో వెంట ఉన్న శీలం బాలరాజు, ఉదరి రాజులు భయంతో అక్కడి నుండి పారిపోయారు. మరుసటి రోజు తెల్లవారుజామున విద్యుత్ వైర్ అమర్చిన పెండ్యాల తిరుపతి , బొజ్జ స్వామి, బొజ్జ సతీష్ నేరం తమపైకి రాకుండా ఉండేందుకు మృతదేహాన్ని చందర్ రావు సూచనల మేరకు పక్కనే ఉన్న మాసిపెద్ది భాస్కర్ రావు వ్యవసాయ బావిలో పడి వేసి ఇట్టి సంఘటనను పావురాల షికారు కోసం వెళ్లి ప్రమాదవశాత్తుగా బావిలో పడి చనిపోయినట్లుగా చిత్రీకరించారని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం రోజు ఇందిరానగర్ గ్రామంలోని గోపాల్పూర్ క్రాస్ రోడ్ వద్ద నిందితులందరినీ పట్టుకొని విచారించి వారి వద్ద నుండి మూడు మోటార్ సైకిళ్లు అడవి పందులను చంపడానికి అమర్చిన కరెంటు వైర్ (బైండింగ్ వైర్) కంక బద్దలను స్వాధీనం చేసుకున్నారు. దయచేసి షికార్ మీద ఆశతో పంటను కాపాడుకోవాలన్న తాపత్రయంతో ఇలాంటి కరెంటు వైర్లను అమర్చకూడదని ప్రాణాలను బలి చేసుకోవద్దని తప్పని పరిస్థితి అయితే సోలార్ ఫినిషింగ్ వాడాలని ప్రజలను కోరారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ,ఎస్సై ప్రవీణ్ కుమార్, అభినందించారు.

# పంతంగి బాలయ్య దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి జూలై 16 ప్రజాజ్యోతి**



మండలంలో ని కొండూరు గ్రామం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంతంగి యాకయ్య, వెంకటేష్, అశోకుల తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు రాంరెడ్డి వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు, అధ్యక్షులు గుంటుపల్లి యాకయ్య, నాయిని యాకయ్య, పంతంగి వేణు, పెండ్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో గంజాయి కలకలం...?



**బయ్యారం, జులై 16. ప్రజాజ్యోతి**
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇల్లందు –గంధంపల్లి ప్రధాన రహదారిపై బుధవారం కొత్త పేట పంచాయతీ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాని పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారు ఎవరు..? ఎన్ని కేజీలు గంజాయి దొరికిందో..? పూర్తి వివరాలు పోలీసులు వెల్లడిస్తే గాని మరింత సమాచారం వెలువడే అవకాశం ఉంది. దీనిపై ఎస్సై తిరుపతినీ వివరణ కోరగా గాంజా రవాణా చేస్తుండగా కొంత మందిని పట్టుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడి చేస్తామని తెలిపారు.

# కుంట సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి జూలై 16 ప్రజా జ్యోతి**
పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కుంట రామ్మూర్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ టిపిసిసి సెక్రటరీ బిల్లా సుధీర్ రెడ్డి రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కుంట సాయిలు(చిన్న),గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, కుమారుడైన కుంట రామ్మూర్తి కుటుంబ సభ్యులనూ పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల సురేంద్రరావు, ఈ సందర్భంగా మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి వెంట మండల నాయకులు ఎండి నయీమ్,బక్కతట్ల సాయిలు,కసరబోయిన శ్రీనివాస్,నాగుల రాంబాబు, కుంట మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ చేసింది వేరు.. వచ్చిన వ్యాధి వేరు..!

**- కావాలనే బురద జల్లుతున్నారు.. - ఇందులో ఎలాంటి వాస్తవం లేదు.. - స్పష్టం చేసిన డాక్టర్ గోపి సింగ్**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** తాను ఆపరేషన్ చేసింది వేరు ప్రస్తుతం పేషెంట్ కు వచ్చిన వ్యాధి వేరని, కావాలనే తనపై బురద జల్లుతున్నారని,ఇందులో ఎలాంటి వాస్తవం లేదని స్రవంతి హాస్పిటల్ డాక్టర్ గోపి సింగ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన కేలోత్ సంధ్యారాణి అనే పేషెంట్ కు గతంలో మూడు పెద్ద ఆపరేషన్లు కాగా గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్ కు వచ్చిందని, గత మార్చి 12న ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 18న ఆమెను ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని అప్పుడు ఆమె ఆరోగ్యంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఆస్పత్రికి వచ్చి మందులు తీసుకోవాలని ఆస్పత్రి పిఆర్ఓ చెప్పగా తాను ఆరోగ్యంగా ఉన్నానని దుర్గమ్మ పండగకు సైతం వెళ్లినట్లు తెలిపిందని అన్నారు. ఆసుపత్రిలో గర్భసంచికి ఆపరేషన్ చేసి పంపినట్లు తెలిపారు. నాలుగు నెలల తర్వాత ఆమెకు మూత్రపిండాల సమస్య ఎదురై మూత్రనాళం చిన్నగా ఉందని వారు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి వెళ్లినట్లు తెలిపారు.ఇది ఇలా ఉండగా బాధితురాలు తరుపున ఉన్నవారు వారికి లక్ష రూపాయలు ఇస్తే మేము ఎలాంటి అల్లరి చేయమని వార్నింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బాధితురాలు తల్లి ఈ ఆస్పత్రిలో ఆపరేషన్ చేసుకుంటేనే ఈ విధంగా జరిగిందని అనడం కరెక్ట్ కాదని ఎవరికైనా ఎప్పుడైనా అనారోగ్య సమస్యలు రావచ్చని డాక్టర్ గోపి సింగ్ తెలిపారు. అయితే వారికి వచ్చిన సమస్య వేరు ఆస్పత్రిలో జరిగిన ఆపరేషన్ వేరని అందరికీ అర్థమవుతుందని తెలిపారు.దీంతో ఆసుపత్రి పై వచ్చిన రూమర్ తప్పు రూమర్ అని స్పష్టం అవుతుందని అన్నారు.

# షైన్ పాఠశాల విద్యార్థుల పారిశ్రామిక పర్యటన

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 16.** బుధవారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని షైన్ హై స్కూల్ విద్యార్థులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా పరకాలకు సమీపంలో ఉన్న మాందరిపేటలోని బాలాజీ రోబో సాండ్ యూనిట్‌ను సందర్శించారు. రోబో ఇసుక ఉత్పత్తి యొక్క అనుమతులు, పర్యావరణ సమస్యలు, మూలధనం, ఆదాయం మరియు విధానం గురించి విద్యార్థులు యూనిట్ మేనేజర్‌కు ప్రశ్నలు అడిగారు. మేనేజర్ మిస్టర్ ప్రదీప్ పిల్లలకు స్పష్టంగా సమాధానం ఇచ్చారు మరియు సందేహాలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భనుచందర్ మాట్లాడుతూ విద్యావ్యవస్థను తప్పనిసరిగా మార్చాలి. విద్యార్థులలో వినూత్న ఆలోచనలు ఉండాలి. అందుకే బోధనా ప్రాంతాలు మరియు శైలులను అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.




కుమార్ యాదవ్, ప్రిన్సిపాల్ ఎ, శ్రావాంతి, ఉపాధ్యాయులు రాజేష్, అశోక్, గోపికృష్ణ, మలన్, విద్యార్థులు పాల్గొన్నారు. బోధన గోడల మధ్య ఉండకూడదు, ఇది ప్రకృతిలో చేయాలి.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి**



**పరకాల, జూలై 16, (ప్రజా జ్యోతి):** బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్ మరియు మండలాల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాలు, వార్డుల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు,ఇందిరమ్మ కమిటీ కలిసి సమీక్షించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**



ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు జిల్లా ములుగు మండలం కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ములుగు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ యాపలగడ్డ గ్రామానికి చెందిన రైతు అల్లెం సమ్మయ్య (45) మిర్చి సాగు చేసి రూ.3 లక్షల రూపాయలు అప్పులపాలయ్యాడు. అప్పులు ఎక్కువై ఈనెల 14న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు.కుటుంబసభ్యులు గమనించి ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు ములుగు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా సిరికొండ

**టేకుమట్ల జులై 16 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన తిప్పనవేని పోశాలు అనారోగ్యంతో హైదారబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలసుకున్న ఎమ్మెల్సీ,శాసన మండలిలో ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనచారి ఆసుత్రికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని మెరుగైన వైద్యం అందజేయాలని సూచించారు.పోశాలు ఆపరేషన్ కోసం రూ. 2లక్షల ఎల్వోసిని మంజురు చేయుంచి పోశాలు కుమారుడు రాజేందర్ కు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబం సిరికొండకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మికశాఖ టేకుమట్ల మండల అధ్యక్షుడు నేరేళ్ళ రామకృష్ణగౌడ్,టౌన్ అధ్యక్షుడు నిమ్మల స్వామి పాల్గోన్నారు.

# మినీ ట్రాలీ యూనియన్ ఎన్నిక

**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై16**



మినీ ట్రాలీ యూనియన్ కమిటీని బుధవారం స్థానిక హనుమాన్ గుడి ఆవరణలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు అంబల రాజు అధ్యక్షులుగా వేముల రాజు ఉపాధ్యక్షులుగా పిట్టల నాగరాజు కోశాధికార నిర్మాణానికి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి కంచి కుమార్ ఆయుధ సభ్యులు తాటిపల్లి శ్రీనివాస్ టేకు వేము తాటిపంటి రాజు సలహాదారు సభ్యులు చాలా తిరుపతి ఎడ్యుకేషన్ చేర్ల చందు శ్రీకాంత్ చెక్క విజేందర్ లు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎన్నికైన వేముల రాజు నూతన కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ కమిటీకి తాను కట్టుబడి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానని తెలిపారు సభ్యులు మల్లేష్ ప్రశాంత్ రమేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో చండి యాగం సంపూర్ణం

## వైభవంగా ముగిసిన పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం






**ఎల్కతుర్తి జూలై 16 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండలం దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మండల కోశాధికారి నందనం రవి హైదరాబాద్ కాచిగూడ తుల్జాభవన్ లో జరిగిన చండీయాగంలో పాల్గొనీ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా సంకల్పంతో దూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కొనసాగిన పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం బుధవారం ముగిసింది. రాష్ట్ర సంఘం అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తుల్జాభవాని ధర్మశాల కాచిగూడ లో ఈ యాగం సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖల సహకారముతో యాగం కొనసాగిందని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని తద్వారా రాష్ట్రంలోని ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, రాష్ట్రం ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కాంక్షిస్తూ, చండీ అమ్మవారిని ప్రార్థిస్తూ,పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం లో వేద పండితులైన రిత్వికులతో సంప్రదాయ శాస్త్రోక్తంగా యాగం వైభవంగా నిర్వహించినట్లు వివరించారు. మంగళవారం రోజున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరుకాగా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు నిర్వహిస్తున్న యాగ సంకల్పము పట్ల ఆమె అభినందించారు. బుధవారం పూర్ణాహుతితో పంచకుండాత్మక చండీ కుబేర పాశు పతయాగం ముగిసింది. జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ధూప దీప నైవేద్య అర్చకులు తరలి రావడం పట్ల వాసుదేవ శర్మ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి, అన్నావజ్జల ప్రసాద శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షులు పిండిప్రోలు నాగదక్షిణమూర్తి, అన్నం పట్ల ఫణి కుమార్ శర్మ, కన్వీనర్లు శరీరంగం గోపి కృష్ణమాచార్యులు, హరి కీర్తి అమరేశ్వర శర్మ, శ్రీమతి కొండూరు విజయలక్ష్మి, కోశాధికారి నందనం హరికిషన్, అధికార ప్రతినిధులు మరిగంటి భార్గవాచార్యులు, జీవీ లక్ష్మీకాంతాచార్యులు, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం రామాచార్యులు, కోశాధికారి శ్రీరంగం నరసింహమూర్తి, హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల అర్చకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత



**శాయంపేట జూలై 16 ప్రజాజ్యోతి:**
మండల స్థాయిలో పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ టీచర్ ప్రతిభా పురస్కారం లను ఎంఈఓ బిక్షపతి మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శేఖర్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గత సంవత్సరం పదో తరగతిలో మంచి మార్పులు సాధించిన టాపర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి మంచి మార్కులు సాధించడం మొదటి స్టెప్ మాత్రమే అని ఇదే విధంగా భవిష్యత్తులో మంచి మార్కులు సాధించాలని,విద్యార్థులు ఉత్తమ లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష సాధన కొరకు క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు అవార్డ్స్ అందించడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశా లల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక పాఠశాల ఉపాధ్యా యులు రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 లీటర్ల గుడుంబా పట్టివేత

**శాయంపేట జూలై 16 ప్రజా జ్యోతి :**
20 లీటర్ల గుడుంబాను పట్టుకున్న పోలీసులు ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన అజ్మీర రామ్ సింగ్ పోలీసులను చూసి పారిపోతుండగా అతనిని వెంబడించి పట్టుకొని తనను తనిఖీ చేయగా తన దగ్గరున్న సంచిలో 20 లీటర్ల గుడుంబా ఉండడంతో స్వాధీన పరుచుకొని ఆవ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యూరియా కొరకు బారులు తీరిన రైతులు

**శాయంపేట జూలై 16 ప్రజాజ్యోతి:**
రాష్ట్రంలో యూరియా కొరత ఉండడంతో మండలంలోని ఏ ఫర్టిలైజర్ షాపులలో యూరియా లేకపోవడంతో రైతులు నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి పంటకు మొట్టమొదలుగా యూరియా నే చల్లడం జరుగుతుంది.దాంతోనే పంట ఎదుగుదల మొదలవుతుంది. కొన్నిచోట్ల నార్లు ఎదగాడంతో రైతులు పంట పొలాలను సిద్ధం చేసి ఉంచుకున్నారు. బుధవారం వ్యవసాయ పరస్పర సంఘం తరఫున మండలంలోని వ్యవసాయ మార్కెట్ యందు యూరియా బస్తాలు వచ్చాయని తెలియడంతో రైతులందరూ అక్కడికి చేరుకొని బారులు తీరారు. దీంతో పోలీసుల బందోబస్తు మధ్య ఒక్కో రైతుకి రెండు యూరియా బస్తాల చొప్పున అందించారు. కొంతమంది రైతులకు అందకపోవడంతో అక్కడున్న నిర్వాహకులతో గొడవకు దిగారు. దీంతో ఏవో గంగాజమున అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రేపు 50 టన్నుల యూరియా వస్తుందని అందరికీ యూరియా అందేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చి పంపించారు. మండలంలో యూరియా కొరత లేకుండా చూస్తామని ఆమె తెలిపారు.



# సమస్యలపై కమిషనర్‌కు బిజెపి వినతిపత్రం

**పరకాల, జూలై 16, (ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలపై పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ కు బుధవారం వినతిపత్రం ఇచ్చిన బిజెపి పట్టణ నాయకులు.వెల్లంపెల్లి రోడ్డులో బస్టాండ్ వద్ద కొన్ని సంవత్సరాల క్రితం నుండి డబ్బా దుకాణాలు ఏర్పాటు చేసుకొని 50కి పైగా కుటుంబాలు రకరకాల వ్యాపారాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరి కోసం గత ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వెనుకాల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వారికి దానిలో స్థానం కల్పిస్తానని మాట ఇచ్చి నెరవేర్చలేదు. వారికి ఆ షాపింగ్ కాంప్లెక్స్ లో స్థానం కల్పించాలి.పరకాల - అంబాల రోడ్డు ఫోర్ లైన్ విస్తరణలో భాగంగా పరకాల బస్టాండ్ జంక్షన్ గా అభివృద్ధి చెందడాని బిజెపి స్వాగతిస్తుంది. కాని ఆ చిరు వ్యాపారుల విషయమై మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. చెత్త సేకరణ ఆటోలు సక్రమంగా పనిచేయడం లేదని, కోటి రూపాయలు పెట్టి కొన్న రోడ్ క్లీనింగ్ మిషన్ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరకాల పట్టణంలో పారిశు



ద్ధ్యానికి ప్రాముఖ్యత ఇచ్చి ప్రజలను రోగాల వారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, కార్యదర్శి ధర్నా సునీల్ కుమార్, బిజెపి నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, మారేడుగొండ భాస్కరాచారి, కానుగుల గోపీనాథ్, ఆర్ పి.సంగీత, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బంగారు పతకాలు గెలుచుకున్న మల్లారం విద్యార్థిని

**భీమదేవరపల్లి ,జూలై 16 (ప్రజా జ్యోతి):**
ఢిల్లీ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో 2 బంగారు పతకాలు గెలుచుకున్న మల్లారం గరిగే అభినయశ్రీ.ఢిల్లీలో నిర్వహించిన ఓపెన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మల్లారం గ్రామానికి చెందిన గరిగే అభినయశ్రీ రెండు బంగారు పతకాలను సాధించి గ్రామ గర్వంగా నిలిచింది.100 మీటర్లు, 200 మీటర్ల విభాగాల్లో పాల్గొన్న అభినయశ్రీ పోటీలో తన ప్రతిభను చాటుతూ రెండు విభాగాల్లోనూ




మొదటి స్థానం దక్కించుకుంది. తన విజయానికి తల్లిదండ్రులు, కోచ్ , గ్రామస్తుల మద్దతే కారణమని అభినయశ్రీ పేర్కొంది. ఈ ఘన విజయంపై ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులు, స్థానిక నాయకులు అభినయశ్రీని ఘనంగా సన్మానిస్తూ ఆమె భవిష్యత్తు మరింత వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.